# దెందులూరులో సీఎం రిలీఫ్ ఫండ్ బాండ్లను అందించిన దెందులూరు ఎమ్మెల్యే

**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి :**దెందులూరు నియోజకవర్గం లో 35 వేల 80 మందికి గాను రూ 35 కోట్ల 20 లక్షల రూపాయల నెలల పింఛన్లు అందిస్తున్నామని ఎదురు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో ఇళ్లకు వెళ్లి దెందులూరు మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాతి చెన్నారావు, సహకర సంఘం బ్యాంకు అధ్యక్షులు వెలమాటి అనిల్ కుమార్, గోదావరి కాలువ డిసి చైర్మన్ వెలమాటి రాంబాబు, టిడిపి నాయకులు కస్తుర్తి రామకృష్ణ లతో కలిసి ఇంటింటికి పింఛన్లను ఎంపీడీవో శ్రీదేవి తాసిల్దార్ సుమతితో కలిసి అందజేశారు. అనంతరం దెందులూరు లోని సచివాలయం పక్కన ఉన్న స్థలంలో ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి, బీసీ సెల్ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, ఉప సర్పంచ్ బర్నాల అప్పారావు, ఎంపీటీసీ శేషారత్నం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం దెందులూరు గ్రామంలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన బాండ్ చెక్కులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్థానిక నాయకులతో పాటు టిడిపి సీనియర్ నాయకులు బొడ్డేటి మోహన్ బాబు, నున్న లక్ష్మణ్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.



## దెందులూరులో పింఛన్ల పంపిణీ కార్యక్రమం



**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి :** దెందులూరు గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను స్థానిక నాయకులు తో కలిసి పంపిణి చేసిన దెందులూరు సొసైటీ అధ్యక్షులు శ్రీ గారపాటి కొండయ్య చౌదరి , దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ , తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా సెక్రెటరీ ఇప్పిలి వెంకటేశ్వరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంపెంగ వేణుగోపాల్ తిలక్ , మాజీ ఎంపీటీసీ జహీర్ , గ్రామ ఉపసర్పంచ్ బర్నాల అప్పారావు, మురళి , బూర్లే బాలు యాదవ్ , దూసరి మహేష్, మన్నేం స్వామి తదితరులతో కలిసి వృద్ధాప్య పింఛన్లను ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెరుగుగూడెం,చల్ల చింతలపూడిలలో పింఛన్ల పంపిణీ



**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి :** పెరుగు గూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ , సీతంపేట సాకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి శ్రీనివాస్ గ్రామ టిడిపి అధ్యక్షులు పావులూరి దశరథ రామయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అన్ని రకాల పింఛలను పంపిణీ చేశారు. చల్ల చింతలపూడిలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, కొత్తగా కమ్మవారిగూడెంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్, పార్టీ కార్యదర్శి తూంపాటి ఆంజనేయులు, పుసులూరి యుగంధర్, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పుసులూరి సత్యనారాయణ అలియాస్ బోసు ఆధ్వర్యంలో పింఛలను పంపిణీ చేశారు. ఈ పిక్చర్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుగుమూడి రాంబాబు, మోదుగుమూడి వెంకటరాజు పండు, ఎర్రంశెట్టి నాగరాజు, మోదుగుమూడి శ్రీనివాసరావు, కమ్మ నాగు,పార్టీ నాయకులు కార్యకర్తలు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోతునూరులో పింఛన్ల పంపిణీ



**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి :** తెలుగుదేశం కూటమీ ప్రభుత్వం అర్హులు ఇళ్లకే వెళ్లి అన్ని రకాల పింఛన్లు అందిస్తుందని పోతునూరు సహకార సంఘం సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు బొడ్డేటి మోహన్ బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు అన్నారు. సోమవారం పోతునూరు గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పింఛన్లను ఉదయం ఏడు గంటలకే లబ్ధిదారులు ఇళ్ళకు వెళ్లి అందజేశారు. తెలుగు పార్టీ మండల ఉపాధ్యక్షులు తలారి ధన్య కుమార్, బీసీ సెల్ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు, గండి రాజా, పార్టీ సెక్రటరీ సురేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పింఛన్లను అందజేశారు.

## ఉదయం 6 గంటలకే ఇళ్ళకి వెళ్లి మరీ అందించిన టిడిపి నాయకులు

**దెందులూరు, సెప్టెంబర్ 1 నవభూమి :** ఇచ్చిన హామీకి అనుగుణంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇళ్లకు వెళ్లి మరి ఉదయం 6 గంటలకు పింఛన్లను అందిస్తున్నామని వాలంటీర్లు లేకపోయినా అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వాన్ని దేనని రామారావు గూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి రాజు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలిన కుమారి అన్నారు. సోమవారం దెందులూరు మండలం రామారావు గూడెం గ్రామపంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని సుబ్బారావు, కొండా బ్రహ్మయ్య, పంచాయతీ వార్డు మెంబర్ వీరబోయిన వీరన్న, పేరం ఏసుదాసు, పార్టీ ఉపాధ్యక్షులు దౌవులూరి లక్ష్మణరావు, పంచాయతీ వార్డు మెంబర్ బోడ్డు బాబురావు, కొత్తపల్లి సత్యనారాయణ, కొత్తపల్లి రాంబాబు అలియాస్ రాము, నాగం గంగరాజు, రాజబోయిన రమేష్, పాకనాటి గణేష్, కాలి గోపిరాజు, కాలి మణీ రాజు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటికి వెళ్లి అన్ని రకాల పింఛన్లను అధికారులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడుకుల కేశవరావు, తదితరులు ఉన్నారు




### సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో మరెవ్వరూ

# తిరిగి రాయలేని చరిత్ర చంద్రబాబు సొంతం

◆ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి






**దెందులూరు సెప్టెంబర్ ఒకటి నవభూమి :** పేదల సేవలో భాగంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, అధికారులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "పేద ప్రజలకోసం అహర్నిశలు తపించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని, తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నారా చంద్రబాబు నాయుడు గారి అనుభవం, అపార ప్రతిభ ఈ రాష్ట్ర దశ దిశను మార్చడంలో ఎంతో కీలకంగా మారిందనీ అన్నారు. ఆనాడు పేద ప్రజల కోసం రూ.30 రూపాయలతో సామాజిక పింఛన్లు ప్రారంభించిన ఘనత స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు గారికే సొంతం అని అన్నారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని 35,802 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.15కోట్ల 20లక్షల రూపాయలను ఫించన్ రూపంలో అందించి అండగా నిలుస్తున్నాం అని అన్నారు.. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా చేసిన హౌసింగ్ మ్యాపింగ్ వల్ల కొంతమందికి సంక్షేమ పథకాలు అందకుండా ఇబ్బంది పడుతున్నారని, వారి సమస్యను కూడా పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టామని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో, పేద బడుగు బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధితో వారి అభివృద్ధి కోసం, సాధికారత కోసం, కృషి చేయడంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారూ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతుందని, మరెవ్వరూ కూడా ఆ రికార్డు స్థాయిని కనీసం తాకను కూడా తాకలేని స్థాయికి చంద్రబాబు నాయుడు గారి కీర్తి పతాక చేరుకుందని తెలిపారు.. ఆనాడు విజన్2020 గా గాని , ఈరోజు స్వర్ణాంధ్ర 2047 గా గాని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న ప్రణాళిక రూపకల్పన కృషి ఎనలేనిదని అన్నారు.. తల్లికి వందనం ద్వారా పిల్లలందరికీ కూడా 13 వేల రూపాయలు చొప్పున వారి తల్లుల బ్యాంకు ఖాతాలో జమచేసి పిల్లల బంగారు భవితకు అండగా నిలిచారని అన్నారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు స్మార్ట్ విధానంలో కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలులో ఎక్కడైనా సమస్య ఏర్పడి అర్హులకు రాకపోయినట్లయితే వారి సమస్యను గుర్తించి సత్వరమే పరిష్కరించేలా కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.. పేదల పట్ల చిత్తశుద్ధితో 200 రూపాయల ఫించను 2000 రూపాయలు చేసిన ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అని, అయితే దాన్ని 3000 రూపాయలు చేస్తామని చెప్పి ఏటా 250 పెంచుతామంటూ ప్రజలను మోసం చేసిన వ్యక్తిగా జగన్ ప్రజల్లో తిరస్కారానికి గురైయ్యాడని అన్నారు. అదేవిధంగా 2024 ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3000 రూపాయల ఫించను తదుపరి నెలలోనే 4వేల రూపాయలు పెంచి గత బకాయితో కలిపి ?7,000 అందించి పేదలకు అన్ని విధాల అండగా నిలిచామని అదే విధంగా అనారోగ్యానికి గురైన వారికి అందిస్తున్నటువంటి పింఛన్లు కూడా ఆయా పేద వర్గాలకు ఎంతగానో ఉపకరిస్తున్నాయని అన్నారు. దెందులూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించేలా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నామని ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దెందులూరు లో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేసిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, అనంతరం గ్రామంలోని ఇద్దరు వ్యక్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ బాండ్లను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందజేశారు.

# నెల్లూరు సిటీ అభివృద్ధికి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా

◆ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

◆ మైపాడు గేట్ సెంటర్ స్మార్ట్ స్ట్రీట్ లో ఏర్పాటు చేసిన కంటైనర్లు పరిశీలన



**నెల్లూరు,సెప్టెంబర్ 1,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ లో స్మార్ట్ స్ట్రీట్ కంటైనర్ల ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు.యుద్ధ ప్రాతిపదికన పదిరోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.అనంతరం బోడిగాడితోటలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్కు పనులను మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు.పార్కు డిజైన్ ను మంత్రికి అధికారులు చూపించారు.మూడు నెలల్లో పార్కు పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.గత ప్రభుత్వం ప్రజావసరాలను గుర్తించలేదని,చెత్త పరిపాలన సాగించిందన్నారు. అరాచకంగా వ్యవవహరించిందని 85 లక్షల టన్నుల చెత్తను రాష్ట్రానికి వదిలి వెళ్ళిందన్నారు. చెత్తపన్ను వసూలు చేసి చెత్త తొలగించటం మరిచిపోయిందని,అక్టోబర్ రెండో తేదీకల్లా చెత్తను తొలగించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.ఐతే ఇప్పటికే 78 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేసామన్నారు.. ప్రజావసరాలకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,అందరూ తమ ప్రాంతంలో మంచి పార్కు కావాలని కోరుకొంటున్నారన్నారు పేదలు నివసించే బోడిగాడి తోటలో అన్నిహంగులతో పార్కును సిద్ధం చేస్తున్నామన్నారు.పార్కులో కమ్యూనిటీ హల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. డిసెంబర్ కల్లా పార్కు పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని,పార్కు అభివృద్ధికి ముందుకొచ్చిన బాలాజీ సింగ్ కి అభినందనలు తెలియజేసారు.నెల్లూరు సిటీలో హామీలను మించి అభివృద్ధి చేసి చూపిస్తానని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, ఇంజినీరింగ్ విభాగాధికారులు,మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి,టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు,డివిజన్ ప్రెసిడెంట్ గంగాధర్,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు .

# ధైర్యం ఆయన శౌర్యం..పరాక్రమం ఆయన ఆభరణం

**ఆదోని,సెప్టెంబర్ 1(నవభూమి ప్రతినిధి):** ఔను..! ఆయన ధైర్యం ఆయనకు శౌర్యం! ఆయన పరాక్రమం ఆయనకు ఆభరణం!! నాయకత్వం ఆయన సౌందర్యం!! సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ చరిత్రను తిరగరాస్తున్న బిషప్ ది రైట్ రెవ డా.పి.ఐజక్ వరప్రసాద్ తండ్రి మరో చరిత్రను తిరగరాస్తున్నారు. ఏమిటా చరిత్ర అని నవభూమి ప్రతినిధి మేసా డేవిడ్ అందిస్తున్న వార్త కథనమిది. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియాలో భాగమయిన తమిళనాడులోని తూతూకూడి నజరేత్ దయాసిస్‌కు బిషప్ ది రైట్ రెవ డా.ఐజక్ వరప్రసాద్ మోడరేటర్ కమిజరీగా నియమతులయి అక్కడి నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులన్నింటిని చక్కదిద్దబోతున్నారు. ఇది కలలో కూడా ఎవ్వరూ ఊహించని నిజం. ఎవ్వరి ఊహాలకు అందని ఎత్తుకు ఎదిగిన బిషప్ ది రైట్ రెవ డా. పి.ఐజక్ వరప్రసాద్ తండ్రికి దక్కిన గౌరవం. "ధైర్యం ఉన్నవాడి జీవితం శౌర్యం..నిజం నడిపితే వస్తుంది విజయం.. సౌందర్యం కన్నా విలువైనది ధైర్యం.. పరాక్రమము మనిషి ఆభరణం!.." ఈపదాలన్ని కాదు కాదు ఈ సత్యాలన్ని అక్షరాల బిషప్‌ది రైట్ రెవ డా. పి.ఐజక్ వరప్రసాద్ తండ్రికి వర్తిస్తాయి. ఆయన సీఎస్ఐ రాయలసీమ దయాసిస్‌కు బిషప్‌గా ఎన్నికయిన నాటి నుండి ఆయన సావాసగాళ్లే ఆయనకు ఎన్నో సవాళ్లు విసిరారు. భ్రష్టుపట్టిన సీఎస్ఐ రాయలసీమ డయాసిస్‌ను ప్రక్షాళన చేయడంలో ఆయనకు ఎదురయిన..ఎదురవుతున్న సవాళ్లు ఒకటి కాదు రెండు కాదు అన్ని ముళ్లకిరీటాలే! ఆయన అందరిని ప్రేమించాడు. కాని ప్రేమించినోళ్లే ఆయనను నట్టేట ముంచే ప్రయత్నం చేసి వారే మునిగిపోతున్నారు. మరికొందరు ఆయనకు వెన్నుపోటు పొడిచే ప్రయత్నం చేసారు. కాని బిషప్ పెన్నుపోటు ముందు వారు విలవిలాడిపోతున్నారు. కొందరు బిషప్‌ను ఏమి చేయలేక..ఏమి చేసుకోలేక నిస్సహాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. బిషప్‌ను ఉద్దేశపూర్వకంగా ఇరకాటంలో పెట్టడానికి రిట్ పిటిషన్లు అనే బంతులను హైకోర్టులో లేదంటే సుప్రీంకోర్టులో వేసారు. ఐతే అక్కడగోడకు కొట్టిన బంతుల్లా అంతే స్పీడుతో వెనక్కి తిరిగొచ్చి వారి తలలు బప్పి కట్టిస్తున్నాయి. ఐనా పట్టువదలని విక్రమార్కుల్లా దుష్టశక్తులన్నీ ఒక్క చోటే గూడి ఆయనను ఏమి చేయాలో దుష్టలాచనలు చేస్తునే ఉన్నాయి. అయితే ఆయన ఎవరికీ, దేనికీ బెదరడం లేదు. వెన్ను చూపి పారిపోవడం లేదు. తాను ఒంటరిని కాదని..దేవుడు తనకు తోడని నమ్మిన విశ్వాసం మరియు ధైర్యం అనే దీపంలో తన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలుతున్నాడు. నిజం అనే మార్గం గుండా తను అనుకున్న గమ్యాన్ని చేరుతున్నాడు. అంతేకాదు పరాక్రమం ఆయన మనసుకు అలంకారం. ప్రతి చోట ఉత్సాహం అనే దీపంలో ముందడుగు వేస్తున్నాడు. ధైర్యం అనే కవచముతో గెలుపును సొంతం చేసుకుంటున్నాడు. ఒక్కోసారి తన జీవితమంతా పరీక్షలే అయినా ఆయన ధైర్యమే ఆయనకు శాశ్వత విజయమవుతోంది. యుద్ధరంగంలో సైనికులు చూపిన శౌర్యం చరిత్రలో నిలిచిపోతుంది. సీఎస్ఐ రాయలసీమ దయాసిస్ కూడా ఓ యుద్ధరంగంలాంటింది. యుద్ధ రంగంలాంటి పరిపాలన రంగంలో బిషప్ ది రైట్ రెవ డా పి. ఐజక్ వరప్రసాద్ చూపుతున్న శౌర్యం చరిత్రగా నిలవబోతోంది. ధైర్యం..పరాక్రమం..వీరత్వం కలిసిన రూపం ఆయనది. శత్రువులను ఎదుర్కొని, కష్టాలను జయించి ముందుకు సాగుతున్న శక్తి! వీరులు, యోధులు, సాహసవంతులు చూపే ధైర్య సాహసాలు ఆయనలో ఉండబట్టే.. భయం లేకుండా నిలబడే మనసు స్థితి ఉండబట్టే.. కష్టాలు వచ్చినా వెనకడుగు వేయకుండా మందుకు సాగే యుక్తి ఉండబట్టే.. ఒక పనిని పూర్తి చేయడానికి లేదా శత్రువును జయించడానికి ఉపయోగించే శక్తివంతమైన తెలివితేటలు ఉండబట్టే సినాడులోని పెద్దలందరూం తలకూడి బిషప్ ది రైట్ రెవ డా. పి.ఐజక్ వరప్రసాద్‌ను తూతుకూడి నజరేతు డయాసిస్ మోడరేటర్ కమిజరిగా సినాడ్ నియమించారు. ఏది ఏమయినా రాయలసీమ దయాసిస్ బిషప్ ది రైట్ రెవ డా. పి.ఐజక్ వరప్రసాద్ తండ్రికి దక్కిన మహోన్నతమయిన పదవి ఓ కలికితురాయి! సీఎస్ఐ రాయలసీమ దయాసిస్‌కే ఓ ఆశీర్వాదం. ఆయన వ్యక్తిగత జీవితానికే కాదు సమస్త రాయలసీయ డయాసిస్‌కు దక్కిన కలికితురాయి. ఆయన కృషి, అంకితభావం,సేవా స్ఫూర్తి ఈ మహోన్నతస్థాయికి నడిపించాయి. బిషప్ చూపిస్తున్న మార్గదర్శకత్వం రాయలసీమ దయాసిస్‌లోని చర్చిలన్నింటికి ఆధ్యాత్మిక బలాన్ని, సమాజానికి వెలుగును ఇవ్వాలని అందరూ కోరుకుందాం. ఈ కొత్త ఘట్టంతో ఆయన జీవితం, ఆయన కుటుంబం మరింత దీవెనలతో నిండిపోవాలని అందరూ ప్రార్థిద్దాం. కాగా వాస్తవంగా తూతుకూడి నజరేతు డయాసిస్ తల్లి డయాసిస్ తిరునవల్లి! ఐతే భౌగోళికంగా పెద్దది కావడంతో పరిపాలనా సౌలభ్యం కొరకు స్వయం ప్రతిపత్తితో కూడిన తూతుకూడి నజరేతు దయాసిస్‌గా ఏర్పరిచారు. తూతుకూడి నజరేతు డయాసిస్ గణాంకాలను గనుక పరిశీలిస్తే ఒక లక్షా 71 వేలకు పైగా బ్యాప్టిజం పొందిన వారున్నారు. వంద పాస్టరేట్లు, ఆరు కౌన్సిళ్లు, 518 చర్చీలు, 44 ఇనిస్టూషన్స్, 242 ఎలిమెంటరీ స్కూళ్లు, టీచర్ ట్రైనింగ్ ఇన్‌స్టూషన్స్, హయ్యర్ సెకండరీ స్కూల్స్, హైస్కూల్స్, స్పెషల్ స్కూల్స్, హాస్పిటల్స్, ఛారిటబుల్ ఇన్‌స్టూషన్స్‌తో అలారలాడుతున్న ఈ తూతుకూడి నజరేతు డయాసిస్‌లో కూడా మెన్ను విరిగి మీద పడే సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. అందుకే అక్కడ నెలకొన్న సమస్యలన్నింటిని చక్కదిద్దడానికి సరయిన వ్యక్తి రాయలసీమ డయాసిస్ బిషప్ ది రైట్ రెవడా.పి.ఐజక్ వరప్రసాద్ తండ్రిగారే నని భావించి సినాడ్ ఎంపిక చేసి పంపుతుండటం గమనార్హం! ఎంతయినా అభినందనీయం!!





## గాలయిగూడెంలో పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి :**తెలుగుదేశం కూటమీ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి తెలుగులో నియోజవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు (కొండ), గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు అన్నారు. సోమవారం దెందులూరు మండలం గాలాయగూడెం పంచాయతీ పరిధిలో ఉదయం 6 గంటలకు ప్రభుత్వ అందిస్తున్న పింఛన్లను పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో కలిసి దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానంద రాజు, తెలుగు యువత అధ్యక్షులు దొరేపల్లి రమేష్ , టిడిపి నేత పూజారి రాజశేఖర్, పూజారి రామచంద్రరావు (ఠాగూర్ )వార్డు మెంబర్ మహేష్, వీరంకి రామకృష్ణ, పూజారి దుర్గారావు, తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు, కూటమి సభ్యులు కలిసి ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

## పండుగ వాతావరణంలో జనసేన నియోజకవర్గం కొఠారు జన్మదిన వేడుకలు



**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి. :** జనసేన పార్టీ దెందులూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు జన్మదిన వేడుకలు దెందులూరు నియోజకవర్గం లోని నాలుగు మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కొఠారు ఆదిశేషు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కేక్ లను తీసుకు వచ్చి దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులు చేతుల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు జనసేన టిడిపి భాజపా కూటమి సభ్యులు వీర మహిళలు కొఠారు అభిమానులు ఆదిశేషుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గుజరాత్ రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ రంజిత్ కుమార్ బృందం కొవ్వలి హైస్కూల్ పరిశీలన





**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి :** కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పాఠశాలగా ఎంపికైన నేపథ్యంలో పాఠశాలలో ఉన్న సౌకర్యాలు పరిస్థితులను పరిశీలించేందుకు గుజరాత్ రాష్ట్రానికి చెందిన ప్రభుత్వ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ స్టేట్ డైరెక్టర్ రంజిత్ కుమార్ (ఐఏఎస్) బృందం పరిశీలించారు. సోమవారం దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గుజరాత్ సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ రంజిత్ కుమార్ వారి నేత్రుత్వంలో బృందం పరిశీలించడం జరిగింది. పి ఎం శ్రీ లో భాగంగా పాఠశాల్లో అమలవుతున్న అన్ని అంశాలను పరిశీలించడం జరిగింది. సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, స్కిల్ లాబ్స్, కిచెన్ గార్డెన్, రాంప్స్, రన్నింగ్ ట్రాక్, మధ్యాహ్న భోజనపథకం, క్లాస్ రూమ్స్ అన్నీ పరిశీలించి వారి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. వీరి వెంట ఏపీ స్టేట్ ఏ ఎస్ పి డి శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర విద్యారంగ ప్రతినిధులు మరియు జిల్లా ఏపీసి సమగ్ర శిక్ష శ్రీ పంకజ్ కుమార్, ఏ ఎం ఓ ఆర్ రామారావు, దెందులూరు మండల విద్యాశాఖ అధికారి ఏ వి ఎన్ వి ప్రసాద్, అన్నమ్మ, పాఠశాల చైర్మన్ గణేష్ కుమార్ పాల్గొన్నారు. ఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు



నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
మంగళవారం
02 । సెప్టెంబర్ । 2025



# దళిత యువకుడిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**మద్రిపాడు (నవభూమి)న్యూస్:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు మద్రిపాడు మండలం కోనసముద్రం గ్రామంలో దాడి గురైన నాగిపోగు నాగార్జునను ఇంటి వద్ద పరామర్శించి అనంతరం మద్రిపాడు టౌన్‌లో దళిత యువకుడిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని నేడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా లిఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాథల వెంకటేశ్వర్లు మాదిగలు పోల్గొని వారు మాట్లాడుతూ దళిత యువకుడి పై దాడి చేసిన అగ్రవర్ణాల వారు దాడి చేయడం చాలా దారుణమైన చర్య అని వివక్ష రహితంగా దాడి చేసి చేయి విరగొట్టడం వారికి అడ్డు వచ్చిన వారి కుటుంబ సభ్యులను తోసి వేశారని ఇది జరిగి వారం రోజులు అవుతున్న ఇప్పటి వరకు వారిని ఎందుకు అరెస్ట్ చేయకపోవడం చూస్తుంటే చట్టం ఎవరికీ పని చేస్తుందో అర్థం కావడం లేదని దళిత యువకుడి పై దాడి చేసిన వారిని 24 గంటల్లో అరెస్ట్ చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు వడ్లపల్లి రమణమ్మ మాదిగ,నల్లిపోగు అంకయ్య మాదిగ,నల్లిపోగు అడివయ్య మాదిగ,కె. తిరుపతి మాదిగ,కె వెంకటయ్య మాదిగ,పి రాజశేఖర్,కె అనీల్ ఎన్ విల్సన్, జి నాగరాజు, జి వెంగళరావు, ఎన్ నాగేశ్వరావు,కె అజీర్, ఎన్ శేషాద్రి మాదిగలు తదితరులు పోల్గొన్నారు

# పైడిచింతపాడులో ఘనంగా వినాయకుని నిమజ్జన కార్యక్రమం



**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి** :వినాయక చవితి సందర్భంగా ఏలూరుతో పాటు దెందులూరు నియోజకవర్గం లోని పైడిచింతపాడు గ్రామంలో వినాయక సందర్భంగా ఆఖరి రోజు నిమజ్జనా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాల్లో కొల్లేరు సంక్షేమ సేవా సమితి చైర్ పర్సన్ పైడిచింతపాడు గ్రామానికి చెందిన ముంగర ఉమాదేవి, కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామస్తులతో కలిసి సందడి చేసి నిమజ్జనా కార్యక్రమంలో పాల్గొన్నారు

# మహాలక్ష్మి గణపతి ఆలయంలో ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు



**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి :** భీమడోలు గ్రామపంచాయతీ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా కనుల పండుగ జరిగి ముగిశాయి. భీమడోలు పంచాయతీ పరిధిలోని మహాలక్ష్మి గణపతి ఆలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శేషాపు శేషగిరి , భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక సందర్భంగా స్వామివారి ఆలయంలో ఏర్పాటు చేసిన భారీ లడ్డును వేలంపాటి నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున గణనాథుడిని దర్శించుకున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పథకం వృద్ధుల పాలిట వరం

### ఖాదర్ పూర్ టీడీపీ నాయకుడు హరి



**మద్రిపాడు (నవభూమి ):** ఖాదర్పూర్ దళితవాడలో టిడిపి నాయకులు హరి, ప్రసాద్, జనసేన నాయకుడు హరికృష్ణ, సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6 గంటలకే సచివాలయ సిబ్బంది, మరియు టిడిపి కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా క్రింద ప్రతి నెల రూ. 4000 పెన్షన్ నగదు లబ్ధిదారులకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుందని, ఎన్టీఆర్ భరోసా పథకం వృద్ధుల పాలిటవరం అన్నారు, అనంతరం స్థానిక టిడిపి నాయకులు పెన్షన్ దారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కి అలాగే ఆత్మకూర్ దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామానారాయణ రెడ్డికి కొత్త అలంపాడు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పడమటి నాయుడుపల్లిలో రౌడీల దాడి

**మద్రిపాడు (నవభూమి)న్యూస్:** దళిత మహిళలపై దాడి బలిజ కులస్తుడు శశి ప్రధాన నిందితుడు పలుపెండింగ్ కేసులో ముద్దాయిగా ఉన్న శశి 20 మంది రౌడీ ముఠా తో కలిసి దళితులపై దాడి మాదిగలు ఊర్లో ఉండకూడదు అంటూ భయాందోళన సృష్టించిన శశి రౌడీలను బంధువులంటూ తప్పుడు ప్రచారం చేసి తప్పించుకోవాలని ప్రయత్నం ప్రత్యక్ష సాక్షులు బయటపెట్టిన వాస్తవాలు వీడియోలు ఆధారంగా దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళితులు డిమాండ్ శశి సహరౌడీలపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితులు విన్నపం రౌడీ ముఠాల బెడదతో గ్రామంలో శాంతిభద్రతలు సన్నగిల్లాయి అధికారులు నిర్లక్ష్యం వల్లే రౌడీలు రెచ్చగొట్టే దాడులు చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం తెలుపుతున్నారు.రౌడీలను బంధువులంటూ తప్పుడు ప్రచారం చేసి తప్పించుకోవాలని ప్రయత్నం ప్రత్యక్ష సాక్షులు బయటపెట్టిన వాస్తవాలు - వీడియో ఆధారాలు బయటకు.దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళితుల డిమాండ్ శశి సహా రౌడీలపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి బాధితుల విన్నపం రౌడీ ముఠాల బెడదతో గ్రామంలో శాంతిభద్రతలు ప్రమాదంలో అధికారుల నిర్లక్ష్యం వల్లే రౌడీల రెచ్చగొట్టే దాడులు గ్రామస్తుల ఆగ్రహం






## ప్రతి మహిళా ఆర్థికవేత్త కావాలన్నదే

# ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

**అనంతపురం ఆగస్టు 01 నవభూమి బ్యూరో:** నిరుపేద కుటుంబంలో ఉన్న ప్రతి మహిళ ఆర్థికవేత్తగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అంటూ పుట్టపర్తి డీఆర్ డిఏ వెలుగు శాఖ ఆధ్వర్యంలో సోమవారం 900 మందికి పైగా మహిళలతో కలసి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో పుట్టపర్తి తహసిల్దార్ కార్యాలయం నుంచి అన్న క్యాంటీన్ ,గణేష్ సర్కిల్ మీదుగా అబ్దుల్ కలాం షాదిమహల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ మహిళలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిరుపేద మహిళలందరూ ఆర్థికవేత్తలుగా మార్చాలనే ఉద్దేశంతో వెలుగు సంఘాల ద్వారా మహిళా సంఘాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా అభ్యున్నతికి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారని తెలిపారు. ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి చూపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. మహిళలతోనే పొదుపు సాధ్యమన్నారు. ఏ రంగంలోనైనా రాణించగలిగే శక్తి మహిళలకు మాత్రమే ఉందని గుర్తు చేశారు. ఎవరెస్ట్ శిఖరాన్ని తొలి మహిళ బచ్చేంద్ర పాల్ , దేశానికి తొలి ప్రధాని ఇందిరా గాంధీ, అంతరిక్ష యానం చేసిన తొలి మహిళ సునీత విలియమ్స్ వంటి వారి ఎందరో మహిళలు వివిధ రంగాల్లో ప్రగతి సాధించారని తెలిపారు. దేశంలోనే రూ.5 వేల కోట్లకు పైగా నిధులు వెచ్చించి అత్యధిక సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి ఏటా 15000 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 8700 కోట్లు ఈ పథకం ద్వారా తల్లి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని గుర్తు చేశారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు చొప్పున మహిళలకు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని పోలవరం వంటి పనులు సాగుతున్నాయని పుట్టపర్తి నియోజకవర్గం లో హంద్రీనీవా కాలువ ద్వారా 193 చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న గుర్తు పెట్టుకోవాలని అదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్న నిధులను కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలతోనే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమన్నారు. టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా మహిళలకు 33% రిజర్వేషన్లు , ఆడబిడ్డలకు ఆస్తి హక్కు కల్పించిన మహనీయుడు అన్నారు. అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా సంఘాలను ఏర్పాటుచేసి మహిళల శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తు చేశారు. గత వైసిపి పాలకుల చేతకానితనం వల్ల ఆంధ్రప్రదేశ్ ఖజానా ఖాళీ అయిందని ఇలాంటి తరుణంలో బాధ్యతలు స్వీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తూ అనేక సంక్షేమం కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని కొనియాడారు. గతంలో 3000 రూపాయలు ఉన్న పెన్షన్ను ?4,000 పెంపు పేదలకు కడుపునిండా ఐదు రూపాయలకే







మూడు పూటలా అన్న క్యాంటీన్ ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. స్త్రీ శక్తి మహిళా పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూటమి ప్రభుత్వాన్ని ప్రజల గుర్తుపెట్టుకోవాలని కోరారు. పదవి ఉన్నా లేకపోయినా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల కోసం రాత్రనక పగలనక అహర్నిశలు సేవ చేస్తున్నానని ఈ విషయాన్ని ప్రజలు గుర్తు పెట్టుకావాలని కోరారు. నా ప్రాణం ఉన్నంతవరకు ఈ ప్రాంత ప్రజల కోసం సేవలు అందిస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నేటితో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి తినిపించారు.బ్యాంకు లింకేజీ ద్వారా రూ 84 .24 కోట్ల చెక్ ఎమ్మెల్యే పల్లె సింధూర చేతుల మీదుగా పంపిణీ. పుట్టపర్తి నియోజకవర్గానికి సంబంధించిన మహిళా సంఘాలకు డిఆర్డిఏ వెలుగు శాఖ ద్వారా ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు మంజూరైన సుమారు రూ 84.24కోట్ల బ్యాంకు లింకేజీ శ్రీనిధి మరియు ఉన్నతి రుణాల సంబంధించిన ఆర్థిక సహాయ చెక్కును స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు పిడి నరసయ్య , ఆర్డిఓ సువర్ణ ,ఆర్టీసీ డిఎం వినాయకుల్లా, డిపిఎం పద్మావతి, అరుణ ,ఏపీఎం పద్మావతి, నారాయణమ్మ లక్ష్మీనారాయణ ,గోపాల్ ,రవీంద్ర ,భారతి ,రవీంద్రారెడ్డి ,కృష్ణారెడ్డి, మెప్మా సిఎంఎం రమాదేవి, స్థానిక కూటమి పార్టీల నాయకులు టీడీపీ మండల కన్వీనర్లు బోయ రామాంజనేయులు ,సామకోటి ఆదినారాయణ ,రామకృష్ణ, ,వలిపి శ్రీనివాసులు, మల్లి రెడ్డి, విజయ్ కుమార్, శ్రీరామ్ రెడ్డి,సాలెక్క గారి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంతోషమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

- ◆ రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- ◆ నెల్లూరు 4వ డివిజన్లో పెన్షన్లను పంపిణీలో పాల్గొన్న మంత్రి నారాయణ

**నెల్లూరు,సెప్టెంబర్ 1,(నవభూమి)::** నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 4వ డివిజన్ లో దీన దయాల్ నగర్ లో పలువురు పింఛన్ లబ్ధిదారులకు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సామాజిక పింఛన్లను అందజేశారు.డివిజన్ కు విచ్చేసిన మంత్రికి పెన్షన్ దారులు,టిడిపి శ్రేణులు, స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి ముందుకు సాగారు.పెన్షన్ దారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఏ సమస్య ఉన్న తనతో నేరుగా సంప్రదించవచ్చని సూచించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 63 ,61,380 మందికి నేడు సుమారు రూ.2746.42 కోట్ల పైచిలుకు పెన్షన్ నగదును అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తొలి రోజునే 99 శాతం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఈ పరిస్థితి లేదని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అని



కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన దిశగా అడుగు వేస్తున్నదని హామీలను పూర్తి చేయడం జరుగుతుందని సూపర్ సిక్స్ పథకాలు పూర్తి చేశామని మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే సామాజిక పింఛన్లను 4000 రూపాయలకు పెంచి మూడు నెలల ఎరియర్స్ తో కలిపి ఒకేసారి 7000 రూపాయలు నగదు చెల్లించడం జరిగిందన్నారు.అంతేకాకుండా మహిళల అభ్యున్నతికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు మరియు ఉచిత బస్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు సోదరులకు 20,000 రూపాయలు వంతున జమ చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా తల్లికి వందనం కార్యక్రమం కింద ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అంతమందికి సుమారు 67 లక్షల మంది లబ్ధిదారులకు 15వేలు రూపాయలు వంతెన చెల్లించడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం మంచి విజయాలను అందుకునిందని నిన్న జరిగిన ర్యాలీలో మహిళలు సుమారు పదివేల మంది స్వచ్ఛందంగా పాల్గొన్నారని తెలిపారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలని విజనరీ నేత,సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యన్నారు.గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు చెప్పినవన్నీ చేయడంతో సూపర్ సిక్స్..సూపర్ హిట్ అయ్యిందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ సూపర్ సిక్స్ లో భాగంగా పెన్షన్ నగదు పెంపుదల చేశామని గుర్తు చేశారు.గత ప్రభుత్వ ఐదేళ్ల పాలన నిర్వాహకం కారణంగా ఖజానా ఖాళీ అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని చంద్రబాబు అపారమైన అనుభవంతో నిలబెట్టుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్,డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి,టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు,డివిజన్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# అనధికార,అక్రమ నిర్మాణాలను గుర్తించి..నోటీసులను జారీ చేయండి

**నెల్లూరు,సెప్టెంబర్ 1,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అనధికార, అక్రమ లేఔట్లలోని ప్లాట్ల యజమానులు యాజమాన్యపు హక్కులను పొందేందుకు పట్టణ ప్రణాళిక విభాగం అందుబాటులోకి తెచ్చిన ఎల్.ఆర్.ఎస్. మార్గదర్శకాలపై లే అవుట్ల యజమానులకు అవగాహన కల్పించి,పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనధికార,అక్రమ నిర్మాణాలను నగర వ్యాప్తంగా గుర్తించి నోటీసులను జారీ చేయాలని ఆదేశించారురోడ్డు అక్రమణలు,డ్రైను కాలువలపై అడ్డంగా నిర్మించిన ర్యాంపులు,మెట్లు తదితర నిర్మాణాలను, అనుమతులకు మించి నిర్మించిన కట్టడాలను తొలగించి వేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు,అక్రమ నిర్మాణాల గురించి,మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందుకున్నామని తెలిపారు.ఇంజనీరింగ్ విభాగానికి సంభందించి రోడ్లు, డ్రైను కాలువల నిర్మాణం, సివిల్ వర్కులు, వీధి దీపాల ఏర్పాటు తదితర సమస్యలను అందుకున్నామని తెలిపారు.రెవెన్యూ విభాగం నుంచి అసెస్మెంట్ మార్పులు, నూతన ఇంటిపన్ను దరఖాస్తులు, ఇంటి పన్నులో మార్పులు తదితర అంశాలపై ఫిర్యాదులను అందుకున్నామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి,ఇతర అన్ని విభాగాల అధికారులు,సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి:డి ఎంఅండ్‌హెచ్ఓ దొర



**అమలాపురం. సెప్టెంబర్1(నవభూమి ప్రతినిధి):** అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం లో వరద ముంపు గ్రామాలలో ఉన్న గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డి ఎం అండ్ హెచ్. ఓ వై దుర్గారావు దొర సూచించారు ఆయన పా శర్ల పూడి గ్రామంలో శ్రీరాంపురంలో సోమవారం ముంపు ప్రాంతాలలో . పర్యటించారు నెలలు నిండి రెండు రోజుల్లో ప్రసవించే కాటాడి . ఆదిలక్ష్మి . తో ఆయన మాట్లాడి తక్షమనే ఆమెను అమలాపురం ఏరియా హాస్పిటల్ కి తరలించాలని వైద్య సిబ్బందికి సూచించారు ముంపు ప్రాంతాల్లో ఉన్న గర్భిణీలకు ఆయన అవగాహన కల్పించారు. ఆదిలక్ష్మి కు. ఆసుపత్రిలో బెడ్ ని. వాహనాన్ని ఏర్పాటు. సిద్ధం చేసినారు ఆ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను ఆయన పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఆయన వెంట అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ భరత లక్ష్మి. వైద్య ఆరోగ్య. ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# చల్ల చింతలపూడి తిమ్మన్నగూడెం గ్రామాల్లో ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు



**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి :** వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగ జరిగి సోమవారం ముగించాయి. దెందులూరు మండలం చల్ల చింతలపూడి తిమ్మన్నగూడెం గ్రామాల్లోని వినాయక చవితి నిర్వహించిన ఆలయ కమిటీ వారు గణనాథుని వారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ పంపిణీ

### పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పాలన

### పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి



**కోనంకి, సెప్టెంబరు 1 (నవభూమి):** ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల జీవితాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో అహర్నిశలు శ్రమిస్తున్నారని, పింఛన్ పెంపు పై ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేసి చూపారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం పేదల సేవలో భాగంగా కోనంకి గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది తోపాటు ఉదయం 8 గంటలకు పింఛను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు పాలన ఎలా ఉందంటూ అవ్వతాతలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి 4000 పెన్షన్ అమలు చేశారని గుర్తు చేశారు. పేదల సంక్షేమానికి బాటలు వేస్తూ పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మలి వయసులో ఉన్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవనం సాఫీగా సాగేలా పింఛన్ పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగదన్నారు. ఒక నెల పెన్షన్ తీసుకోకపోయినా మరో నెల రెండు నెలలు కలిపి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ ప్రశాంతి,ఇన్చార్జ్ ఎండిఓ రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి సురేష్, ఏసుపాదం, వీరవల్లి శ్రీరాములు, సుబ్బారావు, కాజారావు, రమేష్, కూటమి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి



**నెల్లూరు,సెప్టెంబర్ 1,(నవభూమి):**:ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆనంద్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్,ఇన్ చార్జ్ డిఆర్‌వో విజయ్‌కుమార్,జడ్పీ సిఇవో మోహన్‌రావు,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 436 అర్జీలను ప్రజలు అందజేశారు.వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 174, మున్సిపల్‌శాఖకు సంబంధించి 41, సర్వేకు 18, పంచాయతీరాజ్‌శాఖకు 38, పోలీసుశాఖకు 62, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 11 అర్జీలు అందాయి.ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చంద్రన్నతో తెలుగువారి ఖ్యాతి విశ్వవ్యాప్తం

## సీఎంగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి

## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





**మార్టూరు, సెప్టెంబర్ 1 (నవభూమి):** ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలను అమలు చేసి, విజన్ అనే ఆయుధంతో తెలుగు రాష్ట్రాల ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టిన స్వాప్నికుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1995లో "ప్రజల వద్దకే పాలన" కార్యక్రమం ప్రారంభించి, పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు.జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామీణాభివృద్ధికి, క్లీన్ అండ్ గ్రీన్ ద్వారా పచ్చదనానికి, పీ-4 విధానం ద్వారా పేదరిక నిర్మూలనకు చంద్రబాబు కృషి చేశారని పేర్కొన్నారు. బీసీలకు ఆదరణ పథకం, ఎస్సీలకు ప్రత్యేక కమిషన్, మహిళలకు 50% రిజర్వేషన్ వంటి చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.పట్టిసీమ ప్రాజెక్ట్ నిర్మాణం, పోలవరం వేగవంతం, 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధన, 54 ఇంజినీరింగ్ కాలేజీలు, లక్షలాది ఉపాధ్యాయ నియామకాలు ఇవన్నీ చంద్రబాబు దూరదృష్టి ఫలితాలని వివరించారు.
ఐటీ రంగంలో హైటెక్ సిటీ నిర్మించి, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, విప్రో వంటి కంపెనీలను ఆకర్షించి హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ హబ్‌గా మార్చారని తెలిపారు.2047 నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తిని రూ.308 లక్షల కోట్లు, తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చడమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యమని ఏలూరి స్పష్టం చేశారు.

# ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు,సెప్టెంబర్ 1,(నవభూమి):**ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ ఆనంద్ పంపిణీ చేశారు.సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని మూలాపేట ఈఎస్ఆర్ఎం స్కూల్ సమీపంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.మంచానికే పరిమితమైన డయాలసిస్ రోగి సిరివెళ్ల శ్రీనివాస్‌కు రూ.15వేలు, ఒంటరి మహిళ శారదకు రూ.4వేలు పింఛన్లను పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితి,యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ స్వయంగా ఇంటికి వచ్చి పింఛన్లు అందించడం పట్ల కుటుంబసభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ వెంట సచివాలయం అధికారులు పి.వాసంతి,రజని,స్వచ్ఛంద, మురళీ ఉన్నారు.

# అనంతను కలిసిన స్టాండింగ్ కమిటీ సభ్యులు


## కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం

## అభినందనలు తెలిపిన అనంత, నరేష్‌రెడ్డి, శైలజానాథ్

**అనంతపురం, సెప్టెంబర్ 1 నవభూమి:** అనంతపురం నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ నూతన సభ్యులు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు స్టాండింగ్ కమిటీలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలపై గళం విప్పితూనే అనంతపురం నగర అభివృద్ధికి కృషి చేయాలని అనంత వెంకటరామిరెడ్డి వారికి సూచించారు. అనంతను కలిసిన వారిలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బి.లావణ్య, ఎం.దేవి, పి.రామాంజినమ్మ, కె.జయలలిత, జి.మల్లికార్జున ఉన్నారు. కాగా అనంతపురం కార్పొరేషన్‌లో స్టాండింగ్ కమిటీలోని ఐదు స్థానాలకు గత నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఐదుగురు మాత్రమే నామినేషన్లు వేయడంతో వారంతా ఏకగ్రీవమయ్యారు. ఇదిలా ఉండగా అనంత వెంకటరామిరెడ్డి సృగృహంలో స్టాండింగ్ కమిటీ సభ్యులను వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ అభినందనలు తెలియజేశారు.



# శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్ష పదవికి పోటాపోటీ



పల్లె రఘునాథరెడ్డి



కురుబ కృష్ణమూర్తి



వడ్డె అంజినప్ప



గుండుమల తిప్పేస్వామి



సామకోటి ఆదినారాయణ

**అనంతపురం సెప్టెంబర్ 01 నవభూమి బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి ప్రభుత్వంలో అనేక రకాలుగా మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. 2019 నుంచి 2024 వరకు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పదవులలో ఎలాంటి మార్పు జరగలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వారి కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్షంలో అనంతపురం జిల్లాకు జిల్లా అధ్యక్షులుగా కాల్వ శ్రీనివాసులు ఉన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా కు టిడిపి అధ్యక్షులుగా బి కే పార్థసారథి ఉన్న విషయం తెలిసిందే. ఉమ్మడి జిల్లా ఉన్నప్పుడు కొన్ని ఏళ్ల పాటు బి కే పార్థసారథి జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. కాల్వ శ్రీనివాసులు మాత్రం గత 20 సంవత్సరాల నుంచి టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులుగా ఉన్నారు.వైసీపీ ప్రభుత్వంలో జిల్లాల విభజన జరగడంతో అనంతపురం జిల్లాకు టిడిపి అధ్యక్షులుగా కాల్వ శ్రీనివాసులు, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులుగా పార్థసారథి ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అనంతపురం జిల్లాకు వెంకట శివుడు యాదవ్ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు కొల్ల కుంట వడ్డే అంజనప్ప అధ్యక్షులుగా ప్రస్తుతం కూడా కొనసాగుతున్నారు. అయితే కొంతమంది జిల్లా అధ్యక్షులకు అధిష్టానం కార్పొరేషన్ చైర్మన్ లుగా నియమించింది. అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులుగా ఉన్న వెంకట శివుడు యాదవకు టిడిపి అధిష్టానం రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం చైర్మన్గా నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో కొంతమంది జిల్లా అధ్యక్షులకు చైర్మన్ లుగా పార్టీ అధిష్టానం అవకాశం ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అధ్యక్షులను , ప్రధాన కార్యదర్శులను జిల్లా మహిళా అధ్యక్షురాలను జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శులను నియమించడానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా నుంచి టిడిపి అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా నుండి మాజీ మంత్రి పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్నారు. మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గత 30 సంవత్సరాల నుంచి టిడిపి పార్టీలో కొనసాగుతూ అనేక పదవులు చేపట్టారు. 1999 లో నల్లమాడ నియోజవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత 2009, 2014 జరిగిన సాధారణ ఎన్నికల్లో పల్లె రఘునాథ్ రెడ్డి విజయం సాధించారు. 2014లో మూడు సంవత్సరాల పాటు మంత్రిగా చీఫ్ విప్ గా పనిచేశారు. ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా కూడా పనిచేయడం జరిగింది. రాజకీయాల్లో అపర చాణక్యుడు గా గుర్తింపు పొందారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్ష పదవి కోసం పోటీలో నిలిచారు.



వడ్డే వెంకట్

పెనుకొండ నియోజవర్గానికి చెందిన కురుబ కృష్ణమూర్తి చాలా ఏళ్లుగా టిడిపిలోనే కొనసాగుతున్నారు. వారి కుటుంబం కూడా టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తూ ఉన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో అనేక పదవులు చేపట్టారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్నారు. గతంలో జిల్లా కార్యదర్శిగా ప్రధాన కార్యదర్శిగా కార్యనిర్వాహక కార్యదర్శిగా కురుబ కృష్ణమూర్తి పని చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా త్రిసభ్య కమిటీ సభ్యులుగా భారీ పరిశ్రమల శాఖ మంత్రి అనంతపురం ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి టీజీ భరత్, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలకు జిల్లా అధ్యక్ష పదవి కావాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి నేత కురుబ కృష్ణమూర్తి వినతి పత్రాలు వారికి అందజేశారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి కూడా టిడిపి జిల్లా అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్నారు. గతంలో ఆయన జడ్పీ చైర్మన్గా ఎమ్మెల్సీగా పని చేశారు. మడకశిర నియోజకవర్గానికి చెందిన గుండుమల తిప్పేస్వామి టిడిపి జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. హిందూపురం నియోజవర్గ ప్రాంతానికి చెందిన కొల్లకుంట అంజనప్ప ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. మరోసారి అధ్యక్ష పదవి తనకే ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. తనకి మరో మారు టిడిపిలో ప్రాధాన్యత ఇచ్చి తనకు టిడిపి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని మంత్రిని అధిష్టానాన్ని కోరినట్లు తెలుస్తోంది. పుట్టపర్తి నియోజకవర్గం బుక్క పట్నం కు చెందిన సామకోటి ఆదినారాయణ తనకు టిడిపి అధ్యక్ష పదవిని ఇవ్వాలని మంత్రి టీజీ భరత్ కు రిప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు.
టిడిపి పార్టీలో ఉంటూ కార్యక్రమాల్లో చురుగ్గాపాల్గొంటున్నారు. అలాగే వడ్డే వెంకట్ కూడా జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. పార్టీలో వడ్డే వెంకట చాలా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు.శ్రీ సత్య సాయి జిల్లాలో టిడిపి జిల్లా అధ్యక్ష పదవికి చాలామంది పోటీ పడుతున్నారు. మరి అధిష్టానం ఎవరి ని ఎంపిక చేస్తుందో తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే మరి.

# ప్రతీ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థికి ఉచిత సైకిల్

- అద్దంకిలో నేటికి 3 వేలకు పైగా ఉచిత సైకిళ్లు పంపిణీ
- కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్






**పంగులూరు, సెప్టెంబర్ 1(నవభూమి):** అద్దంకి నియోజకవర్గం లోని ప్రతీ హైస్కూల్ విద్యార్థికి ఉచితంగా సైకిల్ అందజేస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 3 వేలకు పైగా సైకిళ్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నాడు జే.పంగలూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 316 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచితంగా సైకిళ్లను అందజేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు సైకిళ్ల పంపిణీని అసిస్ట్, మేఘా లాంటి వివిధ సంస్థల సీఎస్ఆర్ నిధులతో నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కోసం ముందుకొచ్చి సాయం అందిస్తున్న ప్రతీ సంస్థను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి రాజకీయ రంగులు, గుర్తులు లేకుండా యూనిఫారంలు అందజేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. అనంతరం విద్యోన్నతి ఫౌండేషన్ ఒంగోలు వారి సహకారంతో రూ.3 లక్షల ఉపకార వేతనాలను 30 మంది పంపిణీ చేశారు.పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి జే.పంగులూరు గ్రామంలో సోమవారం నాడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు ఫించన్లను మంత్రి అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను పెంచినట్లు మంత్రి గొట్టిపాటి చెప్పారు. తొలి సంతకం పింఛన్ల పెంపు మీద పెట్టినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామస్తులకు మంత్రి వివరించారు. అనంతరం జే.పంగలూరు మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 1027 మందికి సీఎంఆర్ఎఫ్, 132 మందికి ఎల్ఓసీలను పంపిణీ చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**ఆత్మకూరు నవభూమి సెప్టెంబర్ 1:**ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో అర్హులై న పేదలకు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆత్మకూరు నియోజకవర్గ సమితి నాయకులు కోరారు.ఆ మేరకు వారు నిరుపేదల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గత ఆరు నెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్ని సచివాలయాల్లో అర్జీలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఆత్మకూరు పట్టణ పరిధిలోని సచివాలయాల్లో అర్జీలు ఇవ్వడం జరిగింది. ఎన్నికలకు ముందు కుటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాన్ని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి పంచుతామని హామీ ఆమె ఇచ్చిన విషయం విధితమే అన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని,. అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు.ఇల్లు లేని పేదవాళ్లకు ఎక్కడ కుడా స్థలాలు ఇచ్చిన దాఖలు లేవు. అధికారంలోకి రాకముందు ప్రజల కోసం పనిచేస్తామని గొప్పలు చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడ కూడా ప్రజల పక్షాన నిలబడటం లేదన్నారు. అదేవిధంగా అర్హులైన వాళ్లందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి. వెంటనే అధికారులు స్పందించి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన పేదలను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలను మంజూరు చేయడంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు నిధులు కేటాయించాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు, హాజరత్తయ్య చెంచయ్య, నాగేంద్ర, ఎన్ కొండయ్య, మాల కొండయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.






# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం...బీజేపీ చర్యను కాంగ్రెస్ ఖండన: బిఆర్‌గౌస్



**ఒంగోలు, సెప్టెంబర్ 1 (నవభూమి):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను ఒంగోలు కలెక్టరేట్ వద్ద భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు దహనం చేయడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న బీజేపీ ప్రభుత్వం విఫలమైందని, నిరుద్యోగం పెరిగి, రైతులు, కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రత్యేక హోదా సహా రాష్ట్రానికి ఇవ్వాల్సిన హక్కులను కూడా కేంద్రం విస్మరించిందని విమర్శించారు.ప్రతిపక్షాలపై బురద చల్లి, దిష్టిబొమ్మలు దహనం చేయడం ద్వారా ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తోందని గౌస్ మండిపడ్డారు. ఈ ఘటనపై వెంటనే కేసు నమోదు చేసి, బాధ్యులైన బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిచర్య తప్పదని గౌస్ హెచ్చరించారు.

# మైపాడు గేట్ సెంటర్లో రూ.1,21,116 పలికిన గణేష్ లడ్డు

## వేలం పాటలో గణేష్ లడ్డూను దక్కించుకున్న "గుత్తా అశోక్ కుమార్"



**నెల్లూరు,సెప్టెంబర్ 1,(నవభూమి):**:వినాయక చవితి పండుగ వేడుకల్లో భాగంగా నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్లో మైపాడు గేట్ మిత్రమండలి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం గణేష్ లడ్డూ వేలం పాట నిర్వహించారు.ఈ గణేష్ లడ్డూ వేలం పాటలో పలువురు పోటాపోటీ పడ్డారు.1,21,116 రూపాయలకు గణేష్ లడ్డును భారతీయ జనతా పార్టీ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గుత్తా అశోక్ కుమార్ దక్కించుకున్నారు.ఈ వేలం పాటలో గణేష్ లడ్డూను దక్కించుకున్న భారతీయ జనతా పార్టీ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గుప్తా అశోక్ కుమార్ కు మైపాడు గేట్ మిత్రమండలి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులందరూ శాలువాతో ఘనంగా సత్కరించి.. గణేష్ లడ్డూను అందజేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గుప్తా అశోక్ కుమార్ మాట్లాడుతూ వినాయక స్వామి ఆశీస్సులతో రూ. 1,21,116 లకు గణేష్ లడ్డూను దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వినాయక స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

# 10న ముఖ్యమంత్రి చంద్రబాబు అనంత జిల్లా పర్యటన

**అనంతపురం సెప్టెంబర్ 01 నవభూమి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ,ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ,ఉమ్మడి అనంతపురం జిల్లాకు టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యేలు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు సహచర ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుబాటి ప్రసాద్,ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్ ,గుమ్మనూరు జయరాం , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ,టిడిపి ఉమ్మడి జిల్లాల టీడీపీ నాయకులు రవీంద్ర (నాని) ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ , మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు , టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప ,వెంకట శివుడు యాదవ్ ,జిల్లా ప్రజా ప్రతినిధులు ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వెంకటేష్,కూటమి పార్టీల నాయకులు జనసేన నాయకులు అహుడా చైర్మెన్ టి సి వరుణ్ , జన సేన నాయకులు పత్తి చంద్రశేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు కురుబ రాజేష్ ,బీజేపీ నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు ,చిరంజీవి రెడ్డి , చిలకం మధుసూదన రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.అనంతరం సీఎం చంద్రబాబు రాక సందర్భంగా వేదిక ఏర్పాట్లను , పార్కింగ్ స్థలాలను, సమావేశపు ప్రాంతాన్ని అనంతపురం సమీపంలో ఉన్న అయ్యప్ప గుడి సమీపంలో మంత్రులతో కలిసి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఇతర ఎమ్మెల్యేలు ఎంపీ ప్రజాప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేశారు.



# ప్రతి అర్జీని పరిశీలించి సమస్య పునరావృతం కాకుండా పరిష్కరించాలి



**అమలాపురం.సెప్టెంబర్ 1(నవభూమి ప్రతినిధి):** ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి ఒకసారి అందిన ఫిర్యాదు అదే అంశంపై మరలా పునరావృతం కాకుండా సకాలంలో పరిష్కరించాలి అని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారుల ను ఆదేశించారు. సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లబ్ధిదారు నుండి సుమారు 165 అర్జీలను డి ఆర్వో మాధవి. డ్వా మా పిడి. మధుసూదన్ సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీలు స్వీకరించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు స్వపరిపాలన చేరే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ వేదిక లో ప్రతి అర్జీకి సకాలంలో సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు అధికారులు చూపాలన్నారు ప్రజా సమస్యలను నేరుగా వెబ్సైట్ ద్వారా ఫిర్యాదును నమోదు చేయవచ్చును అన్నారు 1100 నెంబర్ కు ఫోన్ చేసి మీ సమస్యను తెలపవచ్చునని సమస్య పరిష్కార స్థితిని తెలుసుకోవచ్చు అని ఒకసారి అందిన ఫిర్యాదు అదే అంశంపై మరలా పునరావృతం కాకుండా సకాలంలో పరిష్కరించాలని గడువు దాటిన అర్జీలను లేకుండా అప్రమత్తంగా అధికారులు వ్యవహరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ డి సి పి కృష్ణమూర్తి .డి ఎల్ డి ఓ రాజేశ్వరరావు .సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఏఎస్పీ భాస్కర్ పోలీస్ శాఖలో ఆణిముత్యం

### వైఎస్ఆర్సిపి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కె విజయ రాజు




**దెందులూరు సెప్టెంబర్ 1 నవభూమి :** పోలీస్ శాఖలో ఏలూరు జిల్లాలో పలు మండలాల్లో ఎస్సై సీఐగా ఎంతో నీతి నిజాయితీలతో అంకితభావంతో ప్రజలు మనల్ని పొంది .కాకినాడ జిల్లా ఏ ఎస్పీ ఎం జె వి భాస్కర్ పోలీస్ శాఖలో ఆణిముత్యం అని ఇన్స్పెక్టర్ నుంచి ఎస్పీ వరకు విధి నిర్వహణలో ఆయన సేవలు స్ఫూర్తిదాయ%శీ% ప్రతి ఉద్యోగికి పదోన్నతి బదిలీ సాధారణమని ఆ ఉద్యోగి పనిచేసిన సమయంలో చేసిన విధి నిర్వహణ శ్రీరామరక్షని అంకితభావం ఏ రంగంలోనైనా గుర్తింపు తెచ్చి పెడుతుందని వైఎస్ఆర్సిపి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కె విజయ రాజు అన్నారు. కాకినాడ ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధ్యక్షతన ఎస్పి ఎం జె బి భాస్కర్ ఉద్యోగ విరమణ సన్మాన సభ జరిగింది. విద్య వైద్య సామాజిక సేవ మౌలిక వసతుల కల్పన రంగాల ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఏ భాస్కర్ సేవలను కొనియాడారు అనంతరం ఏ ఎస్పీ దంపతులకు ఘన సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు. పోతునూరు గ్రామ సర్పంచ్ బోధుల స్వరూప్ తో పాటు పలువురు ప్రముఖులు ఉన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దారులకు పండగ




**మర్రిపాడు (నవభూమి )న్యూస్:** మండల కేంద్రమైన మర్రిపాడు 24 పంచాయతీలు 17 గ్రామ సచివాలయ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అవ్వ తాతలకు,దివ్యాంగులకు ఒంటరి మహిళలకు వితంతువులకు సోమవారం రోజున తెలుగుదేశం నాయకులు ఆయా సచివాలయ సిబ్బంది చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ మర్రిపాడు మండల వ్యాప్తంగా మొత్తం 6,184 పింఛన్లకు గాను 5586 పింఛన్లు పంపిణీ చేశామని ఆయన తెలియపరిచారు.

# ఉదయగిరిని జిల్లా చేయాలంటూ జేవీవీ వినతి



**మర్రిపాడు (నవభూమి)న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు కొరకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తున్న తరుణంలో నెల్లూరు జిల్లాలోని ఉదయగిరిని జిల్లాగా గుర్తించాలంటూ మర్రిపాడు మండల జనవిజ్ఞాన వేదిక కమిటీ సభ్యులు సోమవారం స్థానిక తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని జిల్లాగా గుర్తిస్తే అభివృద్ధి ప్రాంతంగా మెరుగుపడుతుందని తెలిపారు. దీంతోపాటుగా నిరుద్యోగులు సైతం ఉద్యోగస్తులుగా మారి ఎన్నో పేద కుటుంబాలు ఉపాధి పొందుతాయన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక వెనుకబడి ప్రాంతంగా దర్శనమిస్తున్న తరుణంలో జిల్లాగా ప్రకటిస్తే మెట్ట ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని తెలిపారు. ఎటువంటి జల వనరులు లేని ప్రాంతంగా ఉన్న నేపథ్యంలో వ్యవసాయానికి దూరమై వలసలు వెళ్లి కుటుంబాలను పోషించాల్సి వస్తుందని అన్నారు. ఇటువంటి తరుణంలో ఉదయగిరిని జిల్లాగా మారిస్తే అటు వలసలు ఇటు నిరుద్యోగం అరికట్ట వచ్చునని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని కోరారు. అందుకు జిల్లాలోని మంత్రులైన పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కొక్కంటి పోలయ్య, మండల అధ్యక్షులు ఎమ్ వి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కుంభగిరి వేణుగోపాల్, కమిటీ సభ్యులు బొర్రా వెంకటసుబ్బారెడ్డి, ప్రభాకర్, కత్తి పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# 6న స్మార్ట్ కార్డులు పంపిణీకి సిద్ధం కావాలి: డిఆర్ఓ మాధవి



**అమలాపురం. సెప్టెంబర్1.( నవభూమి ప్రతినిధి):** ఈ నెల ఆరవ తేదీ నుండి ప్రజా ప్రతినిధుల సమక్షంలో లాంచనంగా క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డుల పంపిణీకి సిద్ధం కావాలని. పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ రేషన్ అక్రమాలకు చెక్కు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వపరిపాలన అందించే దిశగా కీఫ్ పెర్ఫార్మన్స్ ఇండికేటర్ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆ దిశగా ప్రతి శాఖ తమ తమ కార్యాలయ రికార్డులను అప్లోడ్ చేయాలని దీనికి సంబంధించిన ప్రతి శాఖకు ప్రత్యేక లాగిన్ ఇవ్వడం జరిగిందని ప్రతి శాఖ ఈ యొక్క అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అత్యంత పారదర్శకంగా అప్లోడ్ చేయాలని ప్రభుత్వం ప్రాధాన్యత అంశాలలో ఆశించిన పురోగతిని తీసుకురావాలని ఆమె స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీనివాస్ .తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధికి దార్శనీకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు



**అనంతపురం సెప్టెంబర్ 01 నవభూమి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మార్గదర్శకుడు దశాదిశా నిర్దేశకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి లు పేర్కొన్నారు. తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించి నేటితో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.1995 సెప్టెంబర్ 1న తొలిసారిగా ఉమ్మడి ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేపట్టారు.తొలిసారి, రెండోసారి కలిపి 2004 మే 29 వరకు సీఎంగా.. 8 ఏళ్ల 8 నెలల 13 రోజులు సీఎంగా కొనసాగారు.మూడోసారి నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ 2014 జూన్ 8 నుంచి 2019 మే 29 వరకు సీఎంగా చంద్రబాబు పనిచేశారు.నాలుగోసారి 2024 జూన్ 12 నుంచి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా కొనసాగుతున్నారు.నేటివరకు మొత్తం 14 ఏళ్ల 11 నెలలు.. అంటే 5,442 రోజులు సీఎంగా చంద్రబాబు.. 15 ఏళ్ల కాలంలో అనేక సంక్షోభాలను పరిష్కరించిన అధినేత చంద్రబాబు అని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైటెక్ సిటీ, సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డుతో.. హైదరాబాద్ రూపురేఖలను మార్చారని తెలిపారు.నాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీ.. నేడు అమరావతిలో క్వాంటం వ్యాలీకు చంద్రబాబు రూప కర్త అని అన్నారు.2024లో చంద్రబాబు నాయుడు సీఎం కాగానే సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారనీ తెలిపారు.కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి, పోలవరం నిర్మాణం, విశాఖను ఆర్థిక, ఐటీ రాజధాని, అమరావతి, పోలవరం నిర్మాణం, విశాఖను ఆర్థిక, ఐటీ రాజధాని, రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.నేటికీ సీఎం పదవీ బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవంగా దొరసానమ్మ అమ్మవారి గంధమహోత్సవం

◆ గట్టి పోలీస్ బందోబస్తు ◆ భారీగా తరలివచ్చిన భక్తులు ◆ దర్గాకు మసీదుకు విద్యుత్తు లైటింగ్





**ఆత్మకూరు నవభూమి సెప్టెంబర్ 1:** ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని అనుముసముద్రంపేట మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ హజార్ అహ్మతుల్లా నాయబ్ రసూల్ వారి సతీమణి దొరసానమ్మ హబీబా ఖాతూన్ అమ్మవారి గంధ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.ఏఎస్ పేట మండల కేంద్రం రహమతాబాద్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి వార్షిక ఉత్సవాలలో భాగంగా ఆయన ధర్మపత్ని శ్రీ (హబీబా ఖాతూన్) అమ్మజాన్ దొరసానమ్మల 252వ గంధ మహోత్సవం ఆదివారం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంధం కలిపేందుకు అవసరమైన సుగంధ ద్రవ్యాలను సాంప్రదాయ బద్ధంగా దర్గా ఎస్టేట్ కార్యాలయంలోంచి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ హుస్సేన్ గంధం దంచే మహల్ వద్దకు పంపించారు. గంధమును మహిళా భక్తులు భారీగా తరలివచ్చి దంచారు. అనంతరం ముందుగా సుగంధ ద్రవ్యాలు అత్తరు పన్నీరులతో ఫయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దల సమక్షంలో కలిపారు.గంధ కలశమును దర్గా వంశస్తులలో ఒకరైన ఎస్ జి ఎన్ ఫయాజ్ అహ్మద్ తలపై ఉంచారు. మేళ తాళాలతో భక్తి కీర్తనలతో ఫకీర్ల జరుబులతో బాణాసంచా కాలుస్తూ భక్త జన సందోహం నడుమ శ్రీ హజ్రత్ వారి దర్గాకు పోలీసు బందోబస్తు మధ్య చేర్చారు .అక్కడ హజరత్ అమ్మవార్ల సమాధులకు గంధ లేపనం చేసి ప్రత్యేక ఫాతిహాసలాములు పాడినారు . అనంతరం గంధమును భక్తులకు పంచిపెట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గంధం అందించడానికి రాష్ట్ర వక్స్ బోర్డ్ ఆదేశానుసారం దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో అదనపు గంధ బిందెలను ఏర్పాటు చేసి భక్తులకు పంచిపెట్టారు. గంధమోత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి భారీగా భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఆత్మకూరు డిఎస్పీ కే.వేణుగోపాల్ పర్యవేక్షణలో సంగం సిఐ కే.వేమారెడ్డి, స్థానిక ఎస్ఐ ఏ.సైదులు ఆధ్వర్యంలో 70 మంది సిబ్బందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అన్నవరం క్వారీపై విచారణ జరిపించి అక్రమాలు నిగ్గు తేల్చండి





**నెల్లూరు,సెప్టెంబర్ 1,(నవభూమి)::**అన్నవరం క్వారీపై విచారణ జరిపించి.. అక్రమాలు నిగ్గు తేల్చాలని కోరుతూ నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో స్పందన కార్యక్రమంలో మాజీమంత్రి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి,సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,పార్టీ ముఖ్య నేతలు కలసి జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పాత్రికేయలతో మాట్లాడారు. అధికార పార్టీ ఎమ్మెల్యే కావలిలో అక్రమ గ్రావెల్ దందా నిర్వహిస్తూ.. సొమ్ము చేసుకుంటున్న వైనాన్ని మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బయట పెడదామని ప్రయత్నిస్తే.. ఈరోజు ఆయనపై అక్రమ కేసు బనాయించడం కక్ష సాధింపు చర్యలో భాగమే అని మండిపడ్డారు. ఎమ్మెల్యే లేని ప్రాంతంలో డ్రోన్ పంపితే ఎమ్మెల్యేపై హత్యాయత్న ప్రయత్నం జరిగిందని, జి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపై అక్రమ కేసు పెట్టడం విడ్డూరమన్నారు.నెల్లూరు జిల్లాలో ఎన్నడూ ఇలాంటి రాజకీయాలు చూడలేదన్నారు. రాజకీయాల్లో ఒక దుష్ట సంస్కృతిని తీసుకువచ్చి వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు బనయించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.కావలిలో జరుగుతున్న అక్రమ గ్రావెల్, మనీ స్కాంపై జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేసి న్యాయ విచారణ జరిపించాలని కోరడం జరిగిందన్నారు.అలాగే అన్నవరం క్వారీపై విచారణ జరిపి అక్రమాలు నిగ్గు తేల్చాలని కలెక్టర్ ని కోరామని తెలిపారు.మొన్నటి రోజున కావలికి వెళ్లి అన్నవరం క్వారీలో జరుగుతున్న నిజాలను వైఎస్ఆర్సిపి ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేస్తే వైఎస్ఆర్సిపి నేతలను పోలీసుల చేత హౌస్ అరెస్టులు చేయించి,ఎక్కడికి అక్కడ చెక్ పోస్టులు పెట్టి అడ్డుకోవడం చూస్తుంటే ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నియంతృత్వ పోకడలు అర్థమవుతున్నాయన్నారు.ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిజాయితీపరుడివే అయితే నీ క్వారీలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించి.. నీ నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.తాము ఇచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోని విచారణ జరిపించకపోతే.. కచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చలో అన్నవరం కార్యక్రమాన్ని.. చేపట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ మైనింగ్ విషయంలో వాస్తవాలను తెలియజేసేందుకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రయత్నిస్తే.. ఆయనపై 307,ఎస్సీ ఎస్టీ నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి వేధించడం దుర్మార్గం అన్నారు.కావలికి వస్తే మీ తలలు తెగుతాయని కావ్య కృష్ణారెడ్డి మాట్లాడడం ఆయన రౌడీ రాజకీయాలకు నిదర్శనం అని ఆరోపించారు.మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు వైఎస్ఆర్సిపి కావలి వెళ్లేందుకు ప్రయత్నిస్తే.. వైఎస్ఆర్సిపి నేతలను హౌస్ అరెస్టులు చేసి అడ్డుకోవడం ఎంతవరకు సబబుఅని ప్రశ్నించారు.ఈ ఘటనపై కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ మేమే పోలీసులను పిలిచి హౌస్ అరెస్టులు చేయించుకున్నామని వ్యాఖ్యానించడం విడ్డూరమన్నారు.ప్రతిపక్షంలో ఉన్న ఏ పార్టీ అయినా అధికార పార్టీ చేస్తున్న అక్రమాలు, అవినీతిపై ప్రశ్నిస్తూనే ఉంటుందని అలాగే వైఎస్ఆర్సిపి కూడా ప్రశ్నించిందన్నారు.ప్రశ్నించిన దానికి సమాధానం చెప్పకుండా ఈ రోజు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం ఆయన కుసంస్కారానికి నిదర్శనం అన్నారుఅధికారం ఉంది కదా అని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తే కుదరదన్నారు.ఈ రోజు మీరు నమోదు చేసే కేసులకు మీరు మాట్లాడే మాటలకు ఎవరు భయపడరని,అవి పాత రోజులని,ఆ రోజులు పోయాయని ఎమ్మెల్యే గుర్తు పెట్టుకోవాలన్నారు.కచ్చితంగా రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలపై వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని,దేనికి భయపడేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరం

**ఉప్పలగుప్తం (నవభూమి):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో భాగంగా ఉప్పలగుప్తం మండలం గొల్లవెల్లి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యేలు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు,గిడ్డి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, నల్లా శ్రీధర్, ఆర్గనైజింగ్ గా సభ్యులుఆకుల బుజ్జి, ఆకుల సూర్యనారాయణమూర్తి, చిక్కం సుధా సూర్య మోహన్ ఈ కార్యక్రమంలో దేశం చెట్టి లక్ష్మీనారాయణ, కె తాతాజీ ఆర్డీఎస్ ప్రసాద్, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శఅధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, మాజీ నల్లా చిట్టి, బండారు వెంకన్నబాబు, సందీప్,ఇసుకుపట్ల రఘుబాబు, అయితా బత్తుల ఉమామహేశ్వరరావు,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు గ నిశెట్టి అరవింద్ ,మరియు తదితరులు పాల్గొన్నారు



# ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వం





**అనంతపురం సెప్టెంబర్ 01 నవభూమి:**ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం కొడవగానిపల్లి ఎస్సీ కాలనీలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తుల ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాల మధ్య కూటమి పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే పల్లె సింధూర కు పుష్ప గుచ్ఛం అందించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. దేశంలోని అత్యధిక పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. పేదల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా అండగా ఉంటారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసినప్పటికీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పోలవరం,ఆమరావతి రాజధాని నిర్మాణం వంటి అభివృద్ధి పనులు సాగుతున్నాయని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం కొడవగానిపల్లిలో 10 ఏళ్ల దివ్యాంగుడు మోహన్ కృష్ణ అనే బాలుడికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ట్రై సైకిల్ ను అందజేశారు. తలమర్ల లో నల్లమ్మ అనే దివ్యాంగురాలుకు ,9 సంవత్సరాల దివ్యాంగుడు వెంకటేష్ అనే అబ్బాయికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ట్రై సైకిళ్లను అందించిన సందర్భంగా దివ్యాంగులు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇండ్ల వెంకటం పల్లి తలమర్ల మీర్జాపురం బంగారు చిన్న పల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వెంట కొత్త చెరువు మండల కూటమి పార్టీల నాయకులు టిడిపి కన్వీనర్లు రామకృష్ణ వలపు శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మీర్జాపురం గోపాల్ రెడ్డి ,కూటమి పార్టీల కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం





**పుట్టపర్తి, సెప్టెంబర్, 01 నవభూమి:**సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు.సోమవారం పుట్టపర్తి మండలం, పెడబల్లి గ్రామ పంచాయతీ లో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన రామ లక్ష్మమ్మ, 70 సం.లు (బెడ్ రిడెన్) రూ.15000/-,వీరేష్, 40 సం.లు రూ.15000/- (బెడ్ రిడెన్) లకు పెన్షన్ కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ లబ్దిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల లబ్దిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శుభదాసు, ఎంపిడిఓ నాగేశ్వర రెడ్డి, తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మా కుటుంబాన్ని పట్టించుకోవాలి



**బాపట్ల - నవభూమి :** జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్లపాలెం కు చెందిన షేక్ లాలు అనే వ్యక్తి తన సమస్యను అర్జీ రూపంలో జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే కర్లపాలెం మండల కేంద్రంలో జామ్ జామ్ టీ స్టాల్ పక్కన తన గృహానికి ప్రభుత్వం మాకు రాకపోకలకు ఏర్పాటు చేసిన రహదారిని అక్కడున్న కొందరు వ్యక్తులు దాన్ని ఆక్రమించుకొని తన ఇంటికి దారి లేకుండా చేశారని ఆయన తెలియజేశారు. లక్షల రూపాయలు అప్పు చేసి నేను ఏర్పాటు చేసుకున్న నా గృహానికి ఈ విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దారినే కబ్జాకు గురి చేయడం ఎంతవరకు న్యాయమని షేక్ లాలు తన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరిపి తమ కుటుంబానికి న్యాయం జరపాలని ఆయన కోరారు...

# పెన్షన్ల పంపిణీలో ఝాన్సీ రాణి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు పట్టణంలోని 33వ వార్డులో ఎన్టీఆర్ సామాజిక పెంచల పంపిణీలో కూచిపూడి ఝాన్సీ రాణి పాల్గొని పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



